తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
పేజీలు : 06
ఆదివారం
04 జనవరి 2026



Follow :

# ఏఎఫ్ఎఫ్డీఎఫ్‌కు భారీ విరాళం



**హైదరాబాద్ (జనంసాక్షి) :** భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన ఆర్థిక సేవల విభాగం నుండి ముంబైలోని నాబార్డ్ నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకుకు ఒక లేఖ అందింది, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నుండి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు రాసిన డీఓ లేఖ జతచేయబడింది. దేశ ప్రాదేశిక సమగ్రతను కాపాడటంలో, విపత్తు సహాయ కార్యకలాపాల సమయంలో సహాయం అందించడంలో సాయుధ దళాల సిబ్బంది అందించిన సాహసోపేత సేవలను గౌరవించేందుకు "ప్రతియేటా డిసెంబర్ 7న సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని జరుపుకుంటారు" అని ఆ ప్రకటన హైలైట్ చేసింది. ఈ గొప్ప కార్యక్రమానికి ప్రతిస్పందనగా, తెలంగాణ గ్రామీణ బ్యాంకు చైర్మన్ కె. ప్రతాప రెడ్డి నాయకత్వంలో, బ్యాంకు సిబ్బంది స్వచ్ఛందంగా సాయుధ దళాలకు కృతజ్ఞత, సంఘీభావ చిహ్నంగా సాయుధ దళాల పతాక దినోత్సవ నిధి (ఏఎఫ్ ఎఫ్డీఎఫ్)కు మొత్తం 65,98,427 విరాళంగా అందించారు.

# సిద్ధిస్ స్కూల్‌లో ఘనంగా 12వ వార్షికోత్సవ వేడుకలు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** సిద్ధిస్ స్కూల్‌లో 12వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ సత్య శర్మ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలకు ప్రత్యేక శోభను చేకూర్చారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను గుర్తించి అకాడమిక్ టాపర్లు, అలాగే క్రీడా రంగంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వడమే సిద్ధిస్ స్కూల్ ప్రత్యేకతగా నిలిచింది. వార్షికోత్సవంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, గీతాలు, నాటికలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం ఈ కార్యక్రమాల ద్వారా స్పష్టంగా కనిపించింది. ఈ సందర్భంగా డైరెక్టర్ సత్య శర్మ మాట్లాడుతూ, "విద్య అనేది కేవలం మార్కులకే పరిమితం కాకుండా, మానవ విలువలు, క్రమశిక్షణ, నాయకత్వ గుణాలు పెంపొందించాలి. అటువంటి సంపూర్ణ విద్యను అందించడమే సిద్ధిస్ స్కూల్ లక్ష్యం" అని తెలిపారు. తల్లిదండ్రులు పాఠశాల అందిస్తున్న నాణ్యమైన విద్యపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతాయని అభిప్రాయపడ్డారు.

## డిప్యూటీ కమిషనర్‌ను కలసిన భార్గవ్ నారాయణ



**ఖైరతాబాద్, జనవరి 03 (జనం సాక్షి) :** జూబ్లీహిల్స్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ శంకర్ ను శనివారం జిహెచ్ఎంసి సీనియర్ ఏఎంఓహెచ్ డాక్టర్ భార్గవ్ నారాయణ శనివారం మర్యాదపూ ర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బం గా ఈ నూతన సంవత్సరం అంతా శుభం కలగాల ని ఆకాంక్షించారు. మెరుగైన పాలనతో ప్రజలు సేవల అందించాలని అన్నారు.

# ఓటరు జాబితా మ్యాపింగ్‌ను వేగవంతం చేయాలి

**నిర్దేశిత గడువులోగా 70 శాతం పూర్తి చేయాలి : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (జనం సాక్షి) :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా 2002 సంవత్సరానికి సంబంధించిన ఓటరు జాబితాను 2025 ఓటరు జాబితాకు అనుగుణంగా సవరించే మ్యాపింగ్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా కనీసం 70 శాతం పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ, ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా, వేగవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రక్రియలో బూత్ లెవల్ ఆఫీసర్లు (బిఎల్ఓలు) రోజుకు 30 నుంచి 40 నమోదులు, సూపర్‌వైజర్లు 300 నుంచి 400, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు (ఎఈఆర్ఓలు) 3,000 నుంచి 4,000, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు (ఈఆర్ఓలు) 30 వేల నుంచి 40 వేల వరకు లక్ష్యాలను పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. బిఎల్ఓలు ఇంటింటికి వెళ్లి ప్రత్యక్షంగా పరిశీలన జరపాలని, ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో క్షేత్రస్థాయి పరిశీలన తప్పనిసరిగా చేయాలన్నారు. మ్యాపింగ్ ప్రక్రియలో ఎక్కడా అలసత్వం వహించకుండా, నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అవసరమైతే రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారంతో అదనపు సిబ్బంది, కంప్యూటర్లను ఏర్పాటు చేసుకోవచ్చున్నారు. ప్రతి నియోజకవర్గం నుంచి ఈఆర్ఓలను మ్యాపింగ్ పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్న రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, ఈ ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలపై తమ కార్యాలయం ఎప్పటికప్పుడు సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నుంచి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పాల్గొని, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచనలను తప్పనిసరిగా అమలు చేస్తామని, నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేస్తామని తెలిపారు.

## వరి కొయ్యలు కాల్చడం ద్వారా భూసారాన్ని కోల్పోతాం



**బొంరాస్ పేట, జనవరి 3 (జనంసాక్షి) :** మండల పరిధిలోని రైతులు వరి పంటను కోసిన తర్వాత పొలంలో ఉన్న గడ్డి,వరి కొయ్యలు తగలబెడుతూ ఉంటారు.ఇలా రైతులు తగలబెట్టిన ఓ పొలాన్ని మండల పరిధిలోని ఏర్పుమల్ల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు వెంకట్ రెడ్డి వరి కోయలను కాల్చడం ద్వారా జరిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు ఒక్కొక్కరుగా మాట్లాడుతూ రైతులు ఆలోచించాలని వరి కోయ్యలకు నిప్పు పెట్టడం ద్వారా భూసారాన్ని కోల్పోయి పంట దిగుబడి తగ్గుతుందని, పోషకాలను పెంచే క్రిమి కీటకాలు, సూక్ష్మజీవులు చనిపోతాయన్నారు.వరి కొయ్యలను కాల్చకుండా కలియదున్నితే పంట దిగుబడి అధికంగా వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సర్దార్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఉపాధ్యాయులకు ఘన సత్కారం



**హైదరాబాద్ (జనంసాక్షి) :** సావిత్రిభాయి పులే స్ఫూర్తితో అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీ ఉపాధ్యాయులను గుర్తిస్తూ, సావిత్రిభాయి పూలే జయంతి సందర్భంగా స్కై ఫౌండేషన్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ నటులు గౌతమ్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని, అంగన్వాడీ ఉపాధ్యాయులను సన్మానించి మెమంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. గౌతమ్ రాజు మాట్లాడుతూ అంగన్వాడీ ఉపాధ్యాయులకు సత్కరించుకోవడం మర్చిపోలేని అనుభూతి అని తెలిపారు. ప్రెసిడెంట్ డాక్టర్. వై సంజీవ కుమార్ మాట్లాడుతూ అమ్మ తర్వాత మరో అమ్మ అంగన్వాడీ ఉపాధ్యాయులు. చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో వారిని శిల్పులుగా మార్చడంలో అంగన్వాడీ ఉపాధ్యాయుల సేవలు అమూల్యమని, వారి కృషికి గుర్తింపుగా ఈ సత్కార కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో అంగన్వాడీ ఉపాధ్యాయుల సేవలు ఎనలేనివని, సావిత్రిభాయి పులే ఆశయాలను ఆచరణలోకి తీసుకువెళ్తున్న వారి సేవలు ప్రశంసనీయమని అన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

### ఎన్కతల గ్రామ సర్పంచ్ పటేల్ శ్రీకాంత్ గౌడ్



**మోమిన్ పేట జనవరి 03 (జనంసాక్షి):** సావిత్రిబాయి పోలేను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని ఆమె ఆశయ సాధన కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎన్కతల గ్రామ సర్పంచ్ పటేల్ శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు శనివారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే ఫోటోని గ్రామస్తులు వార్డు సభ్యులు బహుకరించారు ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే దేశానికి ఆదర్శంగా మహిళా ఉపాధ్యాయురాలిగా నిలుస్తుందని ఆయన గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లంబాడి సరోజ సురేష్ మహాత్మా జ్యోతిరావు పూలే ఫోటోని బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఊరడి చంద్రయ్య మాజీ వార్డు సభ్యులు చెర్ల వెంకన్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు వీరన్న శనేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ మైపాల్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బోయ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎన్కతల శనీశ్వర స్వామికి ఘనంగా తైలాభిషేకాలు

### నూతన సంవత్సరంలో తొలి శనివారం పోటెత్తిన భక్తులు

### భక్తులకు అన్నదాన కార్యక్రమం ఆలయ కమిటీ ఈవో నరేందర్



**మోమిన్ పేట జనవరి 03 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లాలోని మోమిన్ పేట మండలం ఎన్కతల గ్రామంలో శ్రీ శంకర్ భారతి మహారాజ్ ఆశ్రమంలో వెలసిన శ్రీ శనీశ్వర స్వామి కి నూతన సంవత్సర మొదటి శనివారం భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు ఆలయ కార్య నిర్వహణ అధికారి నరేందర్ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సదుపాయాలు కల్పించారు భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమం త్రాగునీటి వసతి వంటి సౌకర్యాలు కల్పించారు ప్రత్యేక తైలాభిషేకాలు చేసిన వారిలో వికారాబాద్ ఆర్డీవో వాసు చంద్ర మిషన్ భగీరథ గ్రేట్ డి ఈ సువర్చల చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కుటుంబ సభ్యులు మాజీ ఎంపీపీ భవాని మాజీ జెడ్పిటిసి జయమ్మ తదితర ప్రముఖులు తైలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువతకు ఆదర్శం సావిత్రిబాయి పూలే జీవితం



**రాజేంద్రనగర్, జనవరి 3(జనంసాక్షి):** నేటి యువతకు, ముఖ్యంగా ఉపాధ్యాయులకు సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శమని మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ కె. రామకృష్ణారెడ్డి అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జీహెచ్ఎంసి మణికొండ ఎంపిపిఎస్ పాఠశాలలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా విద్య కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షులు రవికాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాలాల నరేష్, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ స్వామి, బీరప్ప, సిద్ధప్ప, శ్రీరాములు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# హలో కామ్రేడ్ ఛలో ఖమ్మం

**– ఈనెల 18న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి**

**– సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**



**చేవెళ్ల, జనవరి 03 (జనంసాక్షి):** ఈనెల 18న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖమ్మం పట్టణంలో ఈ నెల 18వ తేదీన జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని, చేవెళ్ల నియోజకవర్గంలో శనివారం చేవెళ్ల, శంకర్పల్లి, ఆదివారం షాబాద్, మొయినాబాద్ లో సిపిఐ ఆధ్వర్యంలో జరిగే జీపు ప్రచార జాత సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, నియోజకవర్గ ఇన్చార్జి కే.రామస్వామి అధ్యక్షతనలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శనివారం చేవెళ్ల కేంద్రంలోని శంకర్పల్లి చౌరస్తాలో జీపు జాతను రామస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యృమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి జెండాను ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ...దేశంలో భారత గడ్డపై సిపిఐ పార్టీకి 100 సంవత్సరాలు పూర్తి అయినాయని కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల సుదీర్ఘకాలం అనేక పోరాటాలు ఎన్నో ఉద్యమాలు ఎన్నో త్యాగాలు ఎంతోమంది బలిదానాలు చేసిన పార్టీ ఎర్రజెండా అని అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం కార్మికుల కోసం కర్షకుల కోసం ఎన్నిన డొక్కల కోసం రైతాంగం కోసం కార్మికుల హక్కుల కోసం, సామాజిక న్యాయం సమాన హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన జెండా ఎర్రజెండా అని కొనియాడారు. పార్టీలు వస్తుంటాయి పోతుంటాయి అధికారం ఉన్న అధికారం లేకున్నా కానీ కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల సుదీర్ఘమైన చరిత్ర అని వారు కొనియాడారు. జీపు జాతర చేవెళ్ల నియోజవర్గం అన్ని ప్రాంతాలు తిరుగుతూ ఈనెల 18న జరిగే ఖమ్మంలో భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాల నుంచి కమ్యూనిస్టు శాఖల నుంచి కార్యకర్తలు కార్మికులు, కర్షకులు, రైతులు, శ్రేయోభిలాషులు వామపక్ష భావాల గల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ మాసభ 5 లక్షల మందితో జరిగే మాసభకు దేశ నలుమూలల నుండే కాకుండా 42 దేశాల సార్ధక ప్రతినిధులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.ప్రభు లింగం, జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ, మహిళా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట వడ్ల మంజుల, అంతారం వార్డ్ నెంబర్ జయమ్మ, ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏం.సుధాకర్ గౌడ్, ఒగ్గు సత్యనారాయణ, సాయిలు, పోచయ్య, శ్రీను, మహేందర్, పెంటయ్య, లలిత, సీనియర్ నాయకులు నరసయ్య, పాల్గొన్నారు.

# నేడు బీసీ సర్పంచులకు ఘన సన్మాన

- కార్యక్రమాన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా నిర్వహణ
- విద్యావేత్తలు, మేధావులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరు
- బీసీ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి
- కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ సంఘం నాయకులు పిలుపు




**తాండూరు జనవరి 3(జనంసాక్షి):** తాండూర్ నియోజకవర్గం బీసీ సంఘం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచులుగా గెలిచిన బీసీ వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులకు రేపు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు బీసీ సంఘం నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా, బీసీల ఐక్యతను, రాజకీయ చైతన్యాన్ని ప్రతిబింబించే విధంగా నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.ఈ సన్మాన కార్యక్రమానికి జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు, తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ అధ్యక్షత వహించనున్నారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ జి. మధుసూదన్ రావు, ప్రముఖ వ్యాపారవేత్త, శ్రీ సాయి పుత్ర డెవలపర్స్ ప్రతినిధి శంకర్ యాదవ్తో పాటు విద్యావేత్తలు, మేధావులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు హాజరుకానున్నారు. గ్రామస్థాయి పాలనలో బీసీల పాత్రను గుర్తిస్తూ, వారి విజయాన్ని సమాజానికి తెలియజేయడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. తాండూర్‌లోని ఎంపీటీ హాల్ మంతటి పాండయ్య ఫంక్షన్ హాల్‌లో రేపు అనగా 4వ తేదీ ఆదివారం ఉదయం10:30 గంటలకు ఈ కార్యక్రమం జరగనుంది.ఈ సందర్భంగా తాండూర్ నియోజకవర్గంలోని బీసీ సర్పంచులు,బీసీ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తాండూర్ బీసీ సంఘం నాయకులు సయ్యద్ షకూర్, గడ్డం వెంకటేష్, బసవరాజ్, రాము ముదిరాజ్, వెంకటేష్, పండు గౌడ్, పరమేష్, బాల్రాజ్, చరణ్ తదితరులు విజ్ఞప్తి చేశారు.

## రామంతాపూర్ పెద్ద చెరువు అభివృద్ధి పనుల ప్రారంభం

**ఉప్పల్ జనవరి 03 (జనంసాక్షి):** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్య ంలో ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని హబ్సిగూడ డివిజన్ పరిధిలోని రామంతాపూర్ పెద్ద చెరువు బండ్ సుందరీకరణ మరియు అభివృద్ధి పనులను కోటి 60 లక్ష రూపాయల నిధుల తో చేపట్టిన పనులను స్థానిక కార్పొరేటర్ చేతన హరీష్‌తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు.



## శంషాబాద్‌లో హాస్టల్ విద్యార్థి మిస్సింగ్ కేసు నమోదు



**రాజేంద్రనగర్,జనవరి3(జనంసాక్షి):** శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యార్థికి మిస్సింగ్ కేసు నమోదు అయ్యింది. శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి ప్రకారం వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజ్ హాస్టల్‌లో ఉంటున్న బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థి కొత్తపల్లి ఆకాష్ వర్ధన్ (19) అయ్యాడు, డిసెంబర్ 31న అవుట్‌పాస్ తీసుకుని జనవరి 1 సాయంత్రం హాస్టల్ నుంచి బయటికి వెళ్లిన ఆకాష్ తిరిగి రాకపోవడంతో, హాస్టల్ వార్డెన్ లోకోటీ రమేష్ ఫిర్యాదు చేశారు. ఆకాష్ మొబైల్ ఫోన్ హాస్టల్‌లోని బ్యాగ్‌లోనే ఉండటం గుర్తిం చారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఆచూకి లభించకపోవడంతో పోలీసు లను ఆశ్రయించారు. ఆకాష్ ఎత్తు 5.9 అడుగులు, తెలుపు రంగు, తెలుగు, ఇంగ్లీష్ మాట్లాడగలడు. చివరిసారిగా పసుపు టీషర్ట్, ఆష్ రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోందని ఇన్స్పెక్టర్ తెలిపారు.

# గ్యాంగడా గ్రామానికి బస్సును పంపండి

**డిపో మేనేజర్ మనవి పత్రాన్ని అందించిన సర్పంచులు**
**బస్సు లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు**



**నవాబుపేట్ జనవరి 3 (జనంసాక్షి):** నవాబుపేట్ మండలం పరిధిలోని గంగ్యడా, నారెగుడా పూలపల్లి,సిద్దులుర్ గ్రామా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వికారాబాద్ విద్యార్థులు కళాశాలకు పాఠశాలకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారికి ఇబ్బందులు కలగకుండా ఉదయం సాయంత్రం బస్సును ఏర్పాటు చేయాలని శనివారం వికారాబాద్ డిపో మేనేజర్ కు వినతిపత్రం సమర్పించారు. వికారాబాద్ బస్ డిపో మేనేజర్ ని కలిసిన సర్పంచులు వికారాబాద్ బస్ డిపో మేనేజర్ నమ్రత ను కలిసిన నూతన సర్పంచులు వికారాబాద్ సిద్దులూర్ వయా గంగ్యాడ బస్సు సర్వీసుల ను గతంలో ఉదయం 5 గంటల నుండి రాత్రి 9:30 గంటల వరకు బస్సు సౌకర్యం ఉండేదని అలాగే ఇప్పుడు కూడా సర్వీస్సు కొనసాగించాలని కోరడం జరిగింది బస్సు సౌకర్యం లేక ఈ రూట్లో ప్రయాణికులు విద్యార్థులు ఉద్యోగస్తులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేయడం జరిగింది దీనిపై డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి తొందర్లోనే బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామని తెలియజేయడం జరిగింది అదేవిధంగా ప్రయాణికులు బస్సు సౌకర్యం ఉపయోగించుకోవాలని బస్సులో ప్రయాణించాలని కోరడం జరిగింది డిపో మేనేజర్ ని కలిసిన వారిలో గంగ్యాడ సర్పంచ్ దోసాడ మల్లేశం, నారెగుడా సర్పంచ్ ఎల్వర్తి దీపికా దశరథ్ , పూలపల్లి సర్పంచ్ ఎలిమెల భాగ్యలక్ష్మి మహేందర్ రెడ్డి, సిద్దలూరు సర్పంచ్ మాల శ్రీనివాస్, పులుసుమామిడి సర్పంచ్ నారెగుడా ఇందిరా మహిపాల్ రెడ్డి, నాయకులు భానూరి ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న శ్రీకాంత్ రెడ్డి
### అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



**మర్పల్లి జనవరి 03 (జనంసాక్షి):** మండలంలో ఎవరైనా చనిపోతే తన వంతు సహాయంగా ఆర్థిక చేస్తూ మానవత్వం చాటుకుంటున్న మండల బిఆర్ఎ స్ పార్టీ అధ్యక్షుడు, రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి. శనివారం మర్పల్లి మండల పరిధిలోని పిల్లిగుండ్ల గ్రామానికి చెందిన పెద్దగోళ్ల నర్సిములు ఆకస్మికంగా మరణించడం జరిగింది.ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న శ్రీకాంత్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుని కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం పంపడం తో పిల్లిగుండ్ల మాజీ సర్పంచ్ పాండు, మాజీ ఎంపీటీసీ మల్లేశం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మృత్యుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సంగమేష్, మహిపాల్, వెంకట్, కే. మల్లేశం, శ్రీకాంత్, విట్టల్, తదితరులు పాల్గొన్నారు.

# తుంకుంటలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలపై ర్యాలీ



**శామీర్ పేట్, జనవరి 3(జనంసాక్షి):** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ,రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు గ్రేటర్ హైదరా బాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తూంకుంట ప్రాంతంలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ మాసోత్సవాల్లో భాగంగా మూడో రోజు కార్య క్రమాన్ని జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాయితేజ డిగ్రీ కాలేజీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని,ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసు కెళ్లేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించారు.ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు"హెల్మెట్ ధరించండి ? ప్రాణాలు కాపాడుకోండి", సెల్ ఫోన్ మాట్లాడు తూ వాహనం నడపొద్దు", ట్రాఫిక్ నియమాలు పాటించండి" వంటి నినాదాలతో ప్రజలను చైతన్య పరిచారు.ముఖ్యంగా యువతలో పెరుగుతున్న నిర్లక్ష్యపు డ్రైవింగ్ ధోరణిపై అవగాహన కల్పించడమే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు..అనంతరం ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,వాహనం నడుపుతూ సెల్ ఫోన్ మాట్లాడటం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు.చిన్నచిన్న నిర్లక్ష్య తప్పిదా ల వల్ల ఎంతో మంది తమ అమూల్యమైన ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్డు సిగ్నల్స్‌ను కచ్చితంగా పాటించాలని కారులో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన రోడ్డు భద్రతా నిబంధనలను ప్రతి పౌరుడు బాధ్యతగా అమలు చేయాలని ఆయన సూచించారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా యువతతో పాటు సామాన్య ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించడం,రోడ్డు ప్రమాదాలను తగ్గించడం ప్రధాన లక్ష్యంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి,తమతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంవిఐ కిరణ్ కుమార్,మాజీ సర్పంచ్ ఎద్దు నగేష్ యాదవ్, అల్వాల్ సొసైటీ డైరెక్టర్ మొగుళ్ళు శ్రీనివాస్ రెడ్డి,సాయి తేజ కాలేజీ ఇన్‌చార్జ్ రవి,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మన్నే బిక్షపతి,టీఆర్ రవీందర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు ఎలకూర్తి భాను చందర్,కత్తి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన రాష్ట్ర సర్వే అండ్ ల్యాండ్ రికార్డు టీఎన్జీవో అధికారులు



**మోమిన్ పేట జనవరి 03 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని టీఎన్జీవో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారుల బృందం నూతన సంవత్సర సందర్భంగా రెవెన్యూ మంత్రిని సర్వే సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ రాష్ట్ర అధికారులు హనుమంతు జాయింట్ డైరెక్టర్ లక్ష్మీ ప్రసన్న ని కలిసి పుష్ప గుచ్చాలు శాలువలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి ప్రశాంత్ కుమార్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు విక్టరీ అరిగే సుధాకర్ రాష్ట్ర కార్యదర్శి జీవన్ రాష్ట్ర సంఘ ప్రతినిధులు టీఎన్జీవో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డుల సమస్యలను పరిష్కరించాలి
### మండలి ప్రత్యేక ప్రస్తావనలో మహేందర్ రెడ్డి



**తాండూరు జనవరి 3(జనంసాక్షి):** ప్రభుత్వం హోం గార్డుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అధ్యక్షతన సాగిన శాసన పరిషత్తు 25 వ సమావేశాల మూడవ రోజు ప్రశ్నోత్తరాల సమయం తరువాత సాగిన ప్రత్యేక ప్రస్తావన లో ఆయన హోం గార్డుల సమస్యలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 14,000 మంది హోంగార్డులు పోలీస్ శాఖలో పనిచేస్తున్నారని చెప్పారు. పోలీస్ శాఖ లోని ఉన్నతాధికారులు మొదలు కానిస్టేబుల్ వరకు ఉద్యోగులతో కలిసి వారు అనునిత్యం శాంతి భద్రతల కోసం తపిస్తూ విధులను నిర్వహి స్తుంటా రని చెప్పారు. అసలు పోలిసు శాఖలో ముందుండి పని చేసేది హోంగార్డు లేనని ఆయన అన్నారు. ఇలా కష్టపడే హోంగార్డులు వేతనాలు, ఇతర ప్రభుత్వ ద్వారా అందే సదుపాయాల పొందడం కోసం కష్టాల పాలవుతున్నారని ఆయన చెప్పారు. చివరకు వారి కుటుంబంలో ఎవరైనా చనిపోతే ఆ పరిస్థితిలో సైతం వారు కష్టపడుతుంటే పట్టించుకునే వారు కరువై నట్లు వాళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో వారికి ఉన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ద్వారా కోరుతున్నట్లు ఆయన వివరిం చారు. ఇందుకు స్పందించిన రాష్ట్ర మంత్రి హజరుద్దీన్ హోం గార్డుల సమస్యలను పరిష్కరిస్తామని అందుకు సీఎంకు నివేదిస్తానని హామీ ఇచ్చారు.

## మోమిన్ పేట ఎస్సైని కలిసిన వెల్చల్ గ్రామ సర్పంచ్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు




**మోమిన్ పేట జనవరి 03 (జనంసాక్షి) :** మోమిన్ పేట సబ్ ఇన్స్పెక్టర్ అరవింద్ వెల్చల్ గ్రామ సర్పంచ్ కావలి శ్రీనివాస్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ఐని సన్మానం చేసి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కోసం గ్రామంలో ప్రశాంతత వాతావరణం కోసం ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరిస్తే గ్రామం అంతా ప్రశాంతంగా ఉంటుందని ఆయన సూచిం చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘువీరారెడ్డి కిరణ్ కుమార్ సంజీవరెడ్డి మోహన్ రెడ్డి రమేష్ ఆజం వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## డాక్టర్ మెతుకు ఆనంద్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ



**మోమిన్ పేట జనవరి 3 (జనంసాక్షి):** మోమిన్ పేట మండలంలోని సయ్యద్ అలీపూర్ మేక వనంపల్లి నాయకులు, గ్రామ నాయకులు , మం డల నాయకులు. శనివారం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ని, వికారాబాద్ లోని వారి నివాసంలో కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోమిన్ పేట్ మండల అధ్యక్షుడు డబ్బాని వెంకట్ బంటారం మండల అధ్యక్షుడు మల్లేశం సయ్యద్ అలీపూర్ సర్పంచ్ దుద్యాల లలిత జైపాల్ యాచారం సర్పంచ్ సంజీవరెడ్డి మేకవనంపల్లి మాజీ ఎంపిటిసి గోవర్ధన్ రెడ్డి వార్డు మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జివాలకు నట్టల నివారణ మందులు పంపిణీ



**యాచారం జనవరి 3 (జనంసాక్షి):** ప్రతి ఒక్కరు జీవాలకు నట్టల నివారణ మందులు వేయించాలని తాడిపర్తి సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్ అన్నారు. శనివారం తాడిపర్తి గ్రామంలో సర్పంచ్ వైద్యాధికారులు ఆధ్వర్యంలో జీవాలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పశు వైద్యులు రాఘవేందర్, ఉపసర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు శ్రీశైలం, గ్రామస్తులు గోపాల్,నగేష్ పాల్గొన్నారు.ద

## బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ

### అధ్యక్షునిగా సంగెం రాజు



**యాచారం, జనవరి 3 (జనంసాక్షి):** బీసీ సంక్షేమ సంఘం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షునిగా యాచారం మండలానికి చెందిన నానక్ నగర్ గ్రామానికి చెందిన సంగెం రాజు నియమితులయ్యారు.శనివారం ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు పార్లమెంటు సభ్యుడు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ సంగెం రాజును ప్రకటించి ఆర్ .కృష్ణయ్య ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాజు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బీసీ సంక్షేమ సంఘం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షునిగా నియమించినందుకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీల హక్కు కోసం ఆర్.కృష్ణయ్య చేసే ప్రతి ఉద్యమంలో తన వంతు పాత్ర పోషిస్తున్నారు. బీసీల ఐక్యత, బీసీ సమస్యల పరిష్కారం, సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో నానక్ నగర్ సర్పంచ్ సంగెం చైతన్య, ప్రవీణ్ అభిలాష్, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆకస్మిక తనిఖీలు

### 15 వాహనాలు సీజ్



**మల్కాజిగిరి జనవరి 3(జనంసాక్షి):** శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నిబంధనల అమలులో భాగంగా కుషాయిగూడ మరియు నేరేడ్ మెట్ పోలీసులు సంయుక్తంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం సైనిక్‌పురి చౌరస్తా రోడ్ ఇరు స్టేషన్లకు చెందిన సుమారు 25 మంది పోలీసులు వాహనాల తనిఖీల్లో పాల్గొన్నారు. రద్దీగా ఉండే సైనిక్‌పురి చౌరస్తాలో అటుగా వెళ్తున్న ద్విచక్ర వాహనాలు, కార్లను ఆపి పోలీసులు తనిఖీ చేశారు. ముఖ్యంగా వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌లు, హెల్మెట్ మరియు నంబర్ ప్లేట్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ క్రమంలో సరైన పత్రాలు లేకుండా నడుపుతున్న 15 వాహనాలను పోలీసులు గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకున్నారు. ప్రజలు వాహనాలతో బయటకు వచ్చేటప్పుడు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇన్సూరెన్స్, లైసెన్స్ వంటి ఒరిజినల్ పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, రానున్న రోజుల్లో కూడా ఇలాంటి విస్తృత తనిఖీలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## శారదా నగర్ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ ప్రారంభోత్సవంలో పాల్గొన్న

### ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి
### హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, జనవరి 03 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శారదా నగర్ కాలనీలో దాదాపు రూ.1 కోటి వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న శారదా నగర్ కమ్యూనిటీ హాల్ భవనం మొదటి అంతస్తు ప్రారంభోత్సవంలో ఎల్.బి. నగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొని, ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డిని, కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి లను ఘనంగా సన్మానించారు. కాలనీవాసులు మాట్లాడుతూ శారదా నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని చేపట్టినందుకు ఎమ్మెల్యేకు, కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ భవనం ద్వారా కాలనీవాసులకు వివిధ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునే సౌకర్యం కలుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ శారదా నగర్ కాలనీవాసుల చిరకాల అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని సుమారు రూ.1 కోటి వ్యయంతో కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. ఈ భవనం పూర్తయిన అనంతరం ప్రజలకు అన్ని విధాలుగా ఉపయోగపడేలా రూపొందిస్తున్నామని వారు అన్నారు. రానున్న రోజులలో హయత్ నగర్ డివిజన్ మూడు డివిజన్లుగా విభజించబడినప్పటికీ, హయత్ నగర్, హైకోర్ట్ కాలనీ, లెక్చరర్స్ కాలనీ డివిజన్ ల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, ప్రజా అవసరాలకు అనుగుణంగా వారికీ అండగా నిలుస్తామని వారు స్పష్టం చేశారు. హయత్ నగర్ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నామని వారు తెలియజేశారు. ఇందులో సీనియర్ సిటీజన్ల వారికి కూడా సౌకర్యం కల్పిస్తామని, అదనపు అంతస్తు నందు కూర్చోవడానికి సరిపడ కుర్చీలు, అదనపు సౌకర్యాలు కల్పిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి, కేంద్ర సెన్సార్ బోర్డ్ సభ్యులు అప్పా రావు, భాస్కర్ సాగర్, గుడాల మల్లేష్, అంజలి, గుత్తా లక్ష్మణ్ రెడ్డి, దీపావళి శ్రావణ్, దీపావళి శ్రీకాంత్, గుజ్జ జగన్మోహన్, సందీప్, రాకేశ్, సత్తి రెడ్డి, చంద్రారెడ్డి ఎర్ర శ్రీకాంత్, మధుసూదన్, సంఘశెట్టి లక్ష్మణ్, వెంకటనారాయణ, తిరుమలేష్ కాలనీ అధ్యక్షులు సామ వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.ఎల్.ఎన్. రావు, ఉపాధ్యక్షులు సుధాకర్, సుబ్బారెడ్డి, కోశాధికారి రాజశేఖర్, ఇందిర, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌లోని అభివృద్ధి పనులను పరిశీలించిన

### కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, జనవరి 03 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో జరుగుతున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను, ఉషోదయ కాలనీ లోని పార్క్, ఓపెన్ జిమ్‌ను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, కాలనీవాసులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ బృందావన్ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్ల సమస్యలను దృష్టిలో పెట్టుకొని నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. ఈ పనులు పూర్తయితే కాలనీవాసులకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడడమే కాకుండా వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు కూడా తొలగిపోతాయని వారు అన్నారు. నిర్మాణ పనులు నాణ్యంగా, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని వారు అధికారులకు సూచించామని, ఎక్కడా లోటుపాట్లు లేకుండా పనులు జరగాలని ఆదేశించామని వారు తెలిపారు. ఉషోదయ కాలనీలో ఉన్నటువంటి పార్క్, ఓపెన్ జిమ్‌ను పిల్లలు, యువత, మహిళలు, వృద్ధులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. రోజువారీ వ్యాయామంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. పార్క్, ఓపెన్ జిమ్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, పరికరాలను జాగ్రత్తగా వినియోగించుకోవాలని వారు కాలనీవాసులను కోరారు. హయత్ నగర్ డివిజన్‌లో ప్రతి కాలనీలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకే ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ కాలనీ అధ్యక్షులు నరసింహారెడ్డి, బృందావన్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, బిజెపి నాయకులు ఎర్ర శ్రీకాంత్ ,శానిటేషన్ సూపెర్వైసోర్ నగేష్ యాదవ్, కాలనీవాసులు, పాల్గొన్నారు.

## మున్సిపల్ పీఠంపై బీజేపీ జెండా ఎగరవేస్తాం

### బిఆర్ఎస్ పార్టీ కల్లబొల్లి మాటలు... కాంగ్రెస్ చిత్తశుద్ధి లేని పాలన

### 36 వార్డులలో బిజెపి అభ్యర్థులు పోటీలో

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యూ రమేష్ కుమార్



**తాండూరు జనవరి 3(జనంసాక్షి):** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపల్ పీఠంపై బీజేపీ జెండా ఎగరవేస్తామని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పట్టణంలోని 36 వార్డులలో బిజెపి అభ్యర్థులు పోటీలో ఉంటారని తెలిపారు. అదేవిధంగా జడ్పిటిసి ఎంపిటిసి స్థానాలకు కూడా బిజెపి పోటీ ఇస్తుందని పేర్కొన్నారు. గ్రామాలతో పాటు పట్టణంలో కూడా భారతీయ జనతా పార్టీ వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారని వెల్లడించారు. బిఆర్ఎస్ పార్టీ కల్లబొల్లి మాటలతో పది సంవత్సరాలు కాలం వెల్లదీసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా కూడా అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ తరహాలోనే కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగుతుందని మండిపడ్డారు. అవినీతి అక్రమ పాలనకు త్వరలోనే చర్మ గీతం పాడుదామని అన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తాండూరు మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

జనంసాక్షి
హైదరాబాద్ - రంగారెడ్డి - మేడ్చల్-మల్కాజ్‌గిరి-వికారాబాద్
ఆదివారం
04 జనవరి 2026




**మర్పల్లి జనవరి 03 (జనంసాక్షి):** మహిళా విద్యా కోసం సమాజంలోని అసమాన తల తొల గింపు కోసం సావిత్రిబాయి పూలే చేసిన కృషి చిరస్మయనియ మని పిఆర్‌టియు టీఎస్ మర్పల్లి మండల అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ గౌడ్, పిఆరి ట్యు జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు లాలయ్య, పిఆర్టియు ప్రధాన కార్యదర్శి నీలకం ఠం, మండల గౌరవ అధ్యక్షులు వెంకటయ్య పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా జరిపారు. మహిళా ఉపాధ్యాయులకు శాలువలతో సత్కరించారు.



**బొంరాస్ పేట, జనవరి 3 (జనంసాక్షి):** మండల పరిధిలోని ఏర్పుమళ్ళ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.




**బోడుప్పల్ జనవరి 3 (జనంసాక్షి):** బోడుప్పల్ సర్కిల్ , పీర్జాదిగూడ డివిజన్ ఏఐఎస్ఎఫ్ కార్యాలయం లో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి భాయి పూలే 195 వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరయ్యారు.



**హయత్ నగర్, జనవరి 03 (జనంసాక్షి): హయత్ నగర్ మండల కేంద్రం లో పారంద స్వామి, ఎర్ర రవీందర్ ల ఆధ్వర్యంలో చదువుల తల్లి క్రాంతి జ్యోతి సావిత్రి బాయి పూలే 191వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పలువురు నేతలు వారి విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.** ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహారాష్ట్ర లోని సతారాలో తేదీ 3/1/ 1831వ సం లో జన్మించిన సావిత్రిబాయి పూలే తన చిన్న తనం నుండి అగ్ర కులాల అసమానలతో అవమానపడ్డ సావిత్రిబాయి పూలే చదువు ఒక్కటే ఆయుధమని తన భర్త జ్యోతిరావు పూలే ద్వారా విద్యను అభ్యసించారని వారు అన్నారు.



**హయత్ నగర్, జనవరి 03 (జనంసాక్షి): సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా మనసురాబాద్ లోని వారి విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం అశోక్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుడ్డా సత్యనారాయణ, కుంచ సాయి కిరణ్ గౌడ్, రమేష్, వీరేశం, మల్లేష్, శివారెడ్డి,**

## ప్రతి పేద విద్యార్థి విద్యాపరంగా ఎదిగినప్పుడే కుటుంబభివృద్ధి జరుగుతుంది

**అభ్యుదయ ఫౌండేషన్ అధ్యక్షులు ఉమా**



**కాప్రా, జనవరి 3, (జనంసాక్షి) :** ఆర్థిక ఇబ్బందుల కారణంగా పాఠశాలకు వెళ్లకుండా చదువు మధ్యలోనే మానేసి ఉన్న పేద విద్యార్థుల ను గుర్తించి ఉచితంగా విద్య అందిస్తున్నామని అభ్యుదయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉమా పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని కాప్రా లో గత రెండు సంవత్సరాలుగా ఏర్పాటుచేసిన ఫౌండేషన్ ద్వారా సర్కిల్ పరిధిలోని మురికివాడలను గుర్తించి విద్యను మధ్యలోనే ఎవరు మానేశారు, పేదరికం కారణంగా ఎవరు విద్యార్థులు పాఠశాలకు వెళ్లడం లేదు అనే అంశాలపై ఇంటింటికి తిరిగి ఆయా నిరుపేద విద్యార్థులను సమాయత్తం చేసి ప్రతిరోజు ఫౌండేషన్ ద్వారా విద్యను బోధిస్తున్నారు. విద్యతోపాటు వారికి భోజనాలను సైతం ఉచితంగా అందిస్తున్నామని అని ఆమె తెలిపారు. ఉన్నత విద్యకు వెళ్లాలనుకున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు పేదరికం శాపం కాకూడదని పేర్కొన్నారు. విద్య పట్ల ఆసక్తి పెరగడానికి కేవలం విద్యనే కాకుండా ప్రతిరోజు వివిధ రకాల క్రీడలను సైతం పిల్లలకు నేర్పిస్తున్నామన్నారు. స్వచ్ఛందంగా ఉచితంగా విద్యను అందిస్తున్న తమ పిల్లలకి ప్రభుత్వము స్వచ్ఛంద సంస్థలు ఆర్థికంగా ఎదిగిన వారు సహకరించి పేద విద్యార్థుల నాదుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల్లో దాగి ఉన్న వివిధ రకాల కలలను వెలికితీయడానికి ఆయా కళాత్మక పోటీలను నిర్వహించడంతోపాటు వాటికి అవసరమైన పరికరాలను అందజేస్తున్నామని కార్యదర్శరాజుజు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు ఉచితంగా బ్యాగులను పుస్తకాలు ఆర్టిస్ట్ పరికరాలను సైతం అందిస్తున్నారు.

# ఇందిరమ్మ ఇంటి లబ్దిదారులకు అండగా ఉంటా

**మాజి ఉపసర్పంచ్ వంగ వెంకటరమణరెడ్డి**



**శామీర్ పేట్, జనవరి 3 (జనంసాక్షి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల వనులు ప్రారంబించకపోవడంతో మూడు చింతలపల్లి మాజి ఉపసర్పంచ్ వంగ వెంకట రమణరెడ్డి శనివారం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారు లను కలిసి కారణాలను తెలుసుకున్నారు. మూడు చింతలపల్లి మున్సిపల్లో బూరుగు కవితరాములు, మహంకాళీ అంజనేయులు, పరుషరాములు, చాకలి నుక్కవ్వ, కుమ్మరి నత్తయ్యలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయి. దీంతో మాజి ఉప సర్పంచ్ ఇందిరమ్మ లబ్దిదారుల వద్దకు వెళ్లి ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పను లను ఎందుకు ప్రారంబించడం లేదని అడిగారు. దీంతో లబ్దిదారులు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల పనులు చేయుటకు తమవద్ద డబ్బులు లేవని పాత ఇండ్లను కూల్చివేయడానికి సరిపోను పైసలు లేవని చెప్పారు. మంజూరు పత్రాలు ఇచ్చి ఆరు నెలలు గడుస్తుందని లబ్దిదారులు వాపోయారు. అనంతరం మాజి ఉపసర్పంచ్ వంగ వెంకటరమణరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని అయినా వారి వద్ద వనులు ప్రారంబించుటకు డబ్బులు లేక ఇబ్బందులు వడుతున్నారని చెప్పారు. తాను స్వయంగా ముందుకు వచ్చి ఇందిరమ్మ ఇండ్లకు మంజూరైన నిధులతో పాటు తన సొంత నిధులు వెచ్చించి ఇండ్లు కట్టుకోవడానికి లబ్దిదారులకు ఆర్థికంగా చేయూతనిస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే ఐదుగురు లబ్దిదారుల ఇండ్ల నిర్మాణం పనులు ప్రారంబించుటకు ఆర్థిక సహాయం చేస్తానని అన్నారు. ఇంకా గ్రామంలో ప్రజలకు ఉపయోగపడే పలు అభివృద్ధి వనులను తన స్వంత నిధులతో చేపడుతున్నట్లు తెలిపారు.

## రంగారెడ్డి జిల్లా సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్, జె.రామారావు

**రంగారెడ్డి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఏడి జొన్నల పద్మావతి**

**నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు**



**మొయినాబాద్ జనవరి 3 (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ జె రామారావు, రంగారెడ్డి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఏడి జొన్నల పద్మావతి, గార్లలను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి శాలులతో సన్మానం చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ అలమనేటి గోపాల్, కొత్తపల్లి విక్రమ్ రెడ్డి, కమ్మరి యాదగిరి ఛారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో సావిత్రి భాయి పూలె జయంతి వేడుకలు

**శామీర్ పేట్, జనవరి 3 (జనంసాక్షి):** తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాల శామీర్ పేట్ లో శనివారం రోజున సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకున్నామని కళాశాల ప్రిన్సిపల్ ఇశ్రత్ తెలియజేశారు . ఈ సందర్భంగా కళాశాల కల్చరల్ కోఆర్డినేటర్ జీ ధనవేణి మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో భాగంగా పేరెంట్స్ కమిటీ తరపున వెంకటేష్, స్వామి కళాశాల ప్రిన్సిపాల్ ను , అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రాత్ అకాడమిక్ వైస్ ప్రిన్సిపల్ ఎం. గీత కల్చరల్ కోఆర్డినేటర్స్ జి ధనవేణి, అంతుల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనిత అధ్యాపక బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.





**కాప్రా, జనవరి 3 (జనంసాక్షి) :** మహిళల చదువు,అభ్యున్నతి కోసం జీవితాం ఓతం కృషి చేసిన సావిత్రిభాయి పూలే ఆశయ సాధనకు నేటి విద్యార్థులు, యువత కృషి చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కె.ధర్మేంద్ర, మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ అన్నారు. సావిత్రిభాయి పూలే 195వ జయంతిని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ లోని అంబేద్కర్ కూడలి వద్ద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.




**హయత్ నగర్, జనవరి 03 (జనంసాక్షి):** హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యం లో సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని, సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి సురేష్ బాబు అధ్యక్షతన నిర్వహించారు.



**తాండూరు జనవరి 3(జనంసాక్షి):** సావిత్రిబాయి పూలేను మహిళలు ఆదర్శంగా తీసుకొని అన్ని రంగాల్లో రాణించాలని ఆర్బిఓఎల్ సీఈఓ,కాంగ్రెస్ పార్టీ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.భారత దేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి మరియు జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మరియు తాండూర్ ప్రైవేట్ లెక్చరర్ ఫోరం సభ్యులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



**చేవెళ్ల, జనవరి 03 (జనంసాక్షి):** సావిత్రిబాయి పూలే చూపిన మహిళా విద్య మార్గం సమానత్వ సమాజ నిర్మాణానికి దిశానిర్దేశం చేస్తోందని సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ రెహానా అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శనివారం చేవెళ్ల పామెన వార్డులోని సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# కుటుంబ సభ్యులను కుర్చీలలో కూర్చో పెట్టొద్దు

**– సర్పంచులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పని చేయాలి**

**– మహేశ్వరం ఎంపీడీవో శైలజా రెడ్డి**



**మహేశ్వరం,జనవరి 3(జనంసాక్షి):** నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు,వార్డు సభ్యులు పదవి ఉన్నవారు మాత్రమే కుర్చీలలో కూర్చోవాలన్నారు.కుటుంబ సభ్యులను కుర్చీలలో కూర్చోపెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో శైలజ రెడ్డి అన్నారు.శనివారం మహేశ్వరం ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు,ఉప సర్పంచులతో సమావేశం నిర్వహించారు.అనంతరం నూతన సర్పంచులను,ఉప సర్పంచులను అధికారులు శాలువాతో సన్మానించారు. ప్రభుత్వం సూచించిన నిబంధనలకు అనుగుణంగా సర్పంచులు పని చేయాలన్నారు.అభివృద్ధి కార్యక్రమాలలో కుటుంబ సభ్యులు పాల్గొంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.గ్రామ పంచాయతీ నిధులతోనే అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు.గ్రామ పంచాయతీ బడ్జెట్ ను బట్టి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలన్నారు.తీర్మానాలు చేసే పనిలో చిత్తశుద్ధితో పని చేయాలన్నారు.సర్పంచ్ పదవి అంటే అధికారం కాదని,బాధ్యత అన్నారు.సర్పంచులు,ఉప సర్పంచులు పార్టీలను పక్కన పెట్టి గ్రామాలను అభివృద్ధి చేయాలన్నారు. సర్పంచులు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.సర్పంచులు,ఉప సర్పంచులు సమన్వయంతో పని చేయాలని ఎంపీవో రవీందర్ రెడ్డి నూతన సర్పంచులకు,ఉప సర్పంచులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు,ఎంఈవో కస్నా నాయక్,మండల వ్యవసాయ అధికారిణి నాగమణి,పలు శాఖల అధికారులు,సర్పంచులు మునగపాటి నవీన్,చేపంగి ప్రవీణ్,గొల్లూరి రాజు,విజయ్ నాయక్,రాజు నాయక్,బండారి లింగం ముదిరాజ్,వట్టేల పుష్పమ్మ,మంజుల,కృష్ణవేణి,పలు గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



**మల్కాజిగిరి జనవరి 3(జనంసాక్షి):** చదువుల తల్లి సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా మల్కాజిగిరి గౌతం నగర్ చౌరస్తా లో సావిత్రి భాయి విగ్రహానికి బహుజన కులాల చైతన్య వేదిక ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వగ్గు చంద్రశేఖర్ రావు, పూలపల్లి సుందర్ యాదవ్, జీడి నవీన్ గౌడ్,హరికృష్ణ యాదవ్, సత్యనారాయణ, శంకర్, మస్తాన్ రామ్ మోహన్ పాల్గొన్నారు.



**పరిగి జనవరి 3 (జనంసాక్షి) :** సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పరిగి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ఆధ్వర్యంలో పరిగి పట్టణంలోని అమరవీరుల చౌరస్తా వద్ద సావిత్రిబాయి పూలే విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు.




**శామీర్ పేట్, జనవరి 3( జనంసాక్షి):** ఆధునిక భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు మహిళా విద్యకు ఆద్యురాలైన మహనీయ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే 194 వ జయంతి సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవర యాంజాల్‌లో ఘనంగా నివాళులర్పించారు.

## 26వ వార్డు అభివృద్ధే ప్రధాన లక్ష్యం

**వార్డులో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి**

**బిఆర్ఎస్ పార్టీ 26వ వార్డు యువనేత రజక నర్సింలు**



**తాండూరు జనవరి 3(జనంసాక్షి)** పట్టణంలోని మున్సిపల్ పరిధి 26వ వార్డు అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని బిఆర్ఎస్ పార్టీ 26వ వార్డు యువనేత రజక నర్సింలు పేర్కొన్నారు. తాండూరు పట్టణం 26వ వార్డులో వార్డు యువనేత రజక నర్సిం లు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగానే వార్డులో ఉన్న పార్కులో గత కొన్ని రోజులుగా చెత్తాచెదారంతో నిండిపోయింది. దీంతో వెంటనే స్పందించిన బిఆర్ఎస్ పార్టీ యువనేత రజక నర్సింహులు పార్క్ లో ఉన్న చెత్తను తొలగించి పరిశుభ్రపరిచారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ 26వ వార్డు యువనాయకుడు రజక నర్సింలు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సహకారంతో వార్డులో నెలకొ న్న సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.వార్డు అభివృద్ధే ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. 26వ వార్డు ప్రజల అండదం డలతో మరింత అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ స్థానం కైవసం చేసుకుంటుందని దీమా వ్యక్తం చేశారు. పార్కులో చెత్తను తొలగించి పరిశుభ్రపరచినందుకుగాను వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఏనకింది తండాలో అభివృద్ధి పనులకు శ్రీకారం




**యాచారం, జనవరి 3(జనంసాక్షి):** యాచారం మండలం అయ్యవా రిగూడెం పంచాయతీ పరిధిలోని ఏనకింది తండాలో అభివృద్ధి పనులను సర్పంచ్ నక్క అలివేలు వెంకటేష్, ఉప సర్పంచ్ కిషన్ నాయక్ ప్రారంభించారు. గ్రామాభివృద్ధికి తమ వంతు కృషి నిరంతరం కొనసాగిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సునీల్ కుమార్, మాజీ వార్డ్ మెంబర్ మోతిలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. తండా వాసుల సమస్యల పరిష్కారమే లక్ష్యమని నేతలు పేర్కొన్నారు.